



జూలై 25, 2026

# హనోకు కల - భాగం 1

హనోకు -స్పెయిన్

స్పెయిన్లో తన జీవితం ఒక కలలా సాగుతోందని హనోకు భావించేవాడు. ఒక వ్యాపార భాగస్వామితో కలిసి అతను బార్సిలోనాలో ఒక ఫిజియోథెరపీ కేంద్రాన్ని నిర్వహించేవాడు, గత 20 ఏళ్లుగా తన వృత్తి జీవితాన్ని ఎంతో ఆనందిస్తూ వచ్చాడు. అతని భార్య పేరు ఇంగ్రిడ్, ఆమె ఒక 'సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్' వృద్ధాశ్రమంలో ఫిజియోథెరపిస్టుగా పనిచేస్తుండేది. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు, వారి జీవితం ఎంతో సౌకర్యవంతంగా సాగుతుండేది.

అయితే, తాను ఒక ఎడ్వెంటిస్ట్ పాస్టర్గా మారాలనే బలమైన ప్రేరణ తనకు ఎందుకు కలుగుతోందో హనోకుకు అర్థమయ్యేది కాదు. దేవుడు తనకు అనుగ్రహించిన ఈ విజయవంతమైన వృత్తి పట్ల తాను కృతజ్ఞత లేనివాడినని దేవుడు భావించడం అతనికి ఇష్టం లేదు. "నువ్వు నాకిచ్చిన వాటన్నింటికీ ధన్యవాదాలు, కానీ ఇప్పుడు నేను పాస్టర్గా మారాలనుకుంటున్నాను" అని దేవునితో చెప్పడానికి అతను ఇష్టపడలేదు. అందుకే, ఆ కోరిక గురించి అతను దేవునికి ప్రార్థించలేదు, కనీసం తన భార్య ఇంగ్రిడ్కు కూడా ఆ విషయం చెప్పలేదు.

ఆ తర్వాత కోవిడ్-19 మహమ్మారి రావడంతో హనోకు మరియు అతని వ్యాపార భాగస్వామి తమ క్లినిక్ను సుమారు మూడు వారాల పాటు మూసివేయవలసి వచ్చింది. వారు తిరిగితమ క్లినిక్ను తెరిచినప్పుడు, పాస్టర్ కావాలనే కోరిక హనోకులో కోరిక మరింతగా బలపడింది. తాను దేవునికి సరిపోయి నంత సేవ చేయడం లేదని అతనికి అనిపించింది.

అతను కొంతమంది క్లయింట్లతో యేసు గురించి మాట్లాడాడు మరియు వారితో కలిసి ప్రార్థన చేశాడు, కానీ అందరూ దేవుని గురించి వినడానికి సుముఖంగా లేరు. హనోకు ఎల్లప్పుడూ యేసు గురించి మాట్లాడాలని ఆకాంక్షించాడు.కేవలము ఫిజియో థెరపిస్టుగా ఉండటం సరిపోనట్లుగా అతనికి అనిపించింది.

హనోకు రోజులోని అత్యుత్తమ క్షణాలు దేవునితో గడిపినవే. అతనికి ఉదయకాల

ప్రార్థనలు మరియు వ్యక్తిగత బైబిల్ అధ్యయనం అంటే చాలా ఇష్టం. అతను గమనించింది ఏమిటంటే,ఆ రోజు ఉదయం అతను చదివినది ఏదైనా, తరచుగా తన క్లయింట్లలో ఒకరు ఖచ్చితంగా చదువుతూ వింటూ ఉండేవారు. కొందరు తమ కోసం ప్రార్థించమని హానోకు ను అడగడం కూడా ప్రారంభించారు.

అయినప్పటికీ, హానోకు తాను పాస్టర్ కావాలనే దాని గురించి ప్రార్థించలేదు. అతను ఇలా అనుకున్నాడు, నేను దేవుని చిత్తాన్ని నెరవేర్చాలి, మరియు మొదటగా నన్ను ఫిజియో థెరపీలోకి నడిపించింది ఆయన చిత్తమే. కానీ ప్రతి రాత్రి, అతను ఇంటికి వచ్చినప్పుడు, తన క్లయింట్లతో తాను పంచుకున్న ఆధ్యాత్మిక సంభాషణలు మరియు ప్రార్థనల గురించి మాత్రమే ఇంగ్రిడ్‌కు చెబుతున్నట్లు అతనికి అర్థమైపోయింది. చివరికి, ఇంగ్రిడ్ హానోకుతో "నేను నీకు ఒక విషయం చెప్పాలి. నువ్వు సగుంటోకి వెళ్లి థియోలజీ (వేదాంతశాస్త్రం) చదివి, ఒక పాస్టర్‌గా మారాలని దేవుడు నా హృదయంలో ప్రేరేపించాడు."అని చెప్పింది.

స్పెయిన్లోని సాగుంటో ఎడ్వెంటిస్ట్ కళాశాల పాస్టర్లకు శిక్షణ ఇచ్చే కేంద్రం .

తన మనసులో దాగియున్న ఆలోచనలనే తన భార్య మాటల్లో విన్నప్పుడు, ఆ ఆలోచన హానోకుకు సాధ్యంకానట్లు అనిపించింది. ఎందుకనగా, అతనికి ఒక వ్యాపారం ఉంది. అతనికి, అతని భార్యకు బార్సిలోనా అంటే ఎంతో ఇష్టం. వారి కుమారులు అక్కడే ఉన్న ఒక ఎడ్వెంటిస్ట్ పాఠశాలలో చదువుతున్నారు. అతను తన భార్యతో , "ఇది కేవలం నా కోరిక మాత్రమే కాకుండా, నిజంగా దేవుని చిత్తమే అయినట్లయితే--- ఆయనే మనకు తెలియజేస్తాడు." అని అన్నాడు. కానీ ఇంగ్రిడ్ ఆ విషయాన్ని అంత తేలికగా వదిలిపెట్టలేదు. ప్రతి వారం ఆమె అతనికి ఇలా గుర్తుచేసేది: "మనం సాగుంటోకు వెళ్లాలనే విషయాన్ని దేవుడు పదే పదే నా హృదయంలో బలపరుస్తూనే ఉన్నాడు."

ప్రతిసారీ హానోకు : "ఇది అసంభవం. మనకు ఒక ఇల్లు, ఉద్యోగాలు, అలాగే పిల్లల కోసం ఒక కొత్త పాఠశాల అవసరం. దీని గురించి ఆలోచిస్తూ మనం మన సమయాన్ని వృథా చేసుకోకూడదు." అని చెబుతూనే ఉండేవాడు. ఒక రోజు, హానోకు తన మనసులోని భావాలను తన బావగారితో పంచుకున్నాడు; ఆయన ఒక పాస్టర్. హానోకు ఆ విషయాలను చెప్పాలని ముందుగా అనుకోలేదు, కానీ వాటంతట అవే అతని నోటి నుండి వెలువడ్డాయి. అతని బావగారు వారి కోసం ప్రార్థిస్తానని మాటిస్తూ, "ఇది దేవుని చిత్తమే అయితే, ఆయనే మీకు తెలియజేస్తాడు"అని అన్నాడు.

ఆ తర్వాత, ఇంగ్రిడ్ తండ్రి చనిపోవడంతో తన తల్లికి దగ్గరగా ఉండటానికి ఆ కుటుంబం వేరే చోటికి వెళ్లాలని ఇంగ్రిడ్ ఆలోచించడం మొదలుపెట్టింది. హానోకు మరియు ఇంగ్రిడ్ ఇలా ప్రార్థించసాగారు."మనం బార్సిలోనాలోనే ఉండాలా, లేక అమ్మకు సహాయం చేయడానికి వేరే చోటికి వెళ్లాలా, లేక పాస్టర్ ట్రైనింగ్ తీసుకొనుటకు సగుంటోకి వెళ్లాలా?"

ఇంగ్రిడ్ తన తండ్రి నగరంలోని పలు చోట్లకు తన రెజ్యూమ్ ను పంపింది, కానీ ఎవరూ స్పందించలేదు. ఒకవైపు బార్సిలోనా లో హానోకు యొక్క ఫిజియో థెరపీ ప్రాక్టీస్ బాగా అభివృద్ధి చెందుతోంది. అతను మరియు అతని వ్యాపార భాగస్వామి, వారి వ్యాపారాన్ని విస్తరించడానికి పక్కనే ఉన్న ఒక ఆస్తిని కొనడానికి కూడా ఏర్పాట్లు చేసుకున్నారు. అందుకు సంబంధించిన పత్రాల పనిని వారు పూర్తిచేస్తుండగా, అతని వ్యాపార భాగస్వామి అకస్మాత్తుగా, "మీరు ఎందుకు పాస్టర్ కాలేదు?" అని అడిగాడు. హానోకు ఆశ్చర్యపోయాడు. "మీరేం మాట్లాడుతున్నారు?" అన్నాడు. "మీరు మీ క్లయింట్లతో యేసు గురించి ఎలా మాట్లాడుతారో నేను చూస్తున్నాను మీకు అది ఇష్టమని స్పష్టంగా తెలుస్తుంది.అయినా, మీరు ఎందుకు పాస్టర్ కాలేదు?" అని అన్నాడు. ఆ తర్వాత కొద్దికాలానికే, హానోకు మరియు అతని కుటుంబం సగుంటో ఎడ్వెంటిస్ట్ కాలేజీలో చేరారు. అక్కడ అతను పాస్టర్ కావడానికి థియాలజి (వేదాంతశాస్త్రం) చదువుతున్నాడు. అది వారి ప్రణాళిక కాదు. అది దేవుని ప్రణాళిక. వచ్చే వారం మిషన్ పొలపు కథలో సరిగ్గా ఏమి జరిగిందో తెలుసుకోండి.

'క్వార్టర్లీ మిషన్ ప్రాజెక్ట్ కానుక'గా కూడా పిలువబడే గత 'పదమూడవ సబ్బాతు కానుక"లలో కొంత భాగం, ప్రస్తుతం హానోకు చదువుతున్న సగుంటో ఎడ్వెంటిస్ట్ కళాశాల లోని థియాలజీ విభాగాన్ని విస్తరించడానికి సహాయపడింది. మరికొంత భాగం, ప్రస్తుతం ఇంగ్రిడ్ పనిచేస్తున్న బాలికల వసతి గృహాన్ని నిర్మించడానికి తోడ్పడింది. ఆ కానుకలు హానోకు, ఇంగ్రిడ్, మరియు ఇతరుల జీవితాల్లో ఎంతటి గొప్ప మార్పును తీసుకువచ్చాయో, అదే విధంగా ఈ త్రిమాసంలో మీరు సమర్పించే కానుక కూడా, మరెందరో జీవితాలను నిత్యత్వం కోసం తీర్చిదిద్దడానికి సహాయపడుతుంది. స్పెయిన్తో సహా ఇంటర్ యూరోపియన్ డివిజన్ పరిధిలోని మిషన్ ప్రాజెక్టుల కొరకు మీరు అందిస్తున్న ధారాళమైన కానుకలకై మీకు మా కృతజ్ఞతలు.